ప్రజా సమస్యలు పరిష్కరించాలి:ఎమ్మెల్యే

మల్కాజిగిరి, జూలై 22: ప్రజల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో డీసీ రాజుతో పాటు అధికారులకు సర్కిల్‌లోని మిర్జాలగూడ, మౌలాలి సాదుల్లా నగర్, మారుతీనగర్ మెయిన్ రోడ్డు, స్వర్ణాంధ్రఫేజ్-2 బాక్స్ డ్రైన్‌లతో పాటు సీసీ రోడ్డు, బీటీ రోడ్ల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ప్రారంభించిన బాక్స్ డ్రైన్ నిర్మాణపనులు నత్తనడకన జరుగుతున్నాయని అన్నారు.యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేయకపోతే ప్రజలు వరదముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అధికారులు అభివృద్ధిపనులను పరిశీలించాలని, నాణ్యతాలోపాలు జరుగుకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డీసీ రాజుకు సమస్యలు వివరిస్తున్నఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో డీసీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తాం:డీసీ

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్, మల్కాజిగిరి సర్కిల్‌లలో ప్రజావాణిలో సమస్యలపై స్థానికులు డీసీలకు పారిశుధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ సెక్షన్‌లపై ఫిర్యాదు పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో డీసీ రాజు, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎంటీ కాలనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, కిషన్, రాజిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సమ్మిరెడ్డి, ఫాతిమారెడ్డి పాల్గొన్నారు.

వీధికుక్కల స్వైరవిహారంపై ప్రజావాణిలో ఫిర్యాదు

కాప్రా: కాప్రా కుషాయిగూడలో వీధి కుక్కల స్వైరవిహారం, పలు ప్రాంతాల్లో అక్రమ కట్టడాలపై కాప్రా సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో స్థానికులు ఫిర్యాదు చేశారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.ముకుందరెడ్డిఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి రెండు ఫిర్యాదులందాయి. కార్యక్రమంలో ఈఈ హరిలాల్, ఏఎంఓహెచ్ డాక్టర్ వెంకటరమణ, రెవెన్యూ, ఎంటమాలజీ అధికారులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి , షాదిముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు

నేరేడ్‌మెట్, జూలై 22:మల్కాజిగిరి నియోజకవర్గ పేదల అభ్యన్నతికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ పేద ఆడపిల్లల పెళ్లి కోసం ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు మారినా పథకాలు ఆగవని, పథకాల కోసం ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని పేర్కొన్నారు. అనంతరం 40మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీతారాం, నియోజకవర్గంలోని కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మీనా ఉపేందర్‌రెడ్డి, అనిల్‌కిశోర్ , ప్రేంకుమార్, క్యానం రాజ్యలక్ష్మి, మౌలాలి కార్పొరేటర్ సునిత యాదవ్, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మల్కాజిగిరి: నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి తహసీల్దార్ కార్యాలయంలో వెంకటాపురం డివిజన్ ఎంఈఓ కాలనీకి చెందిన ప్రమోదినికి రూ.1.75లక్షల సీఎంఆర్ పత్రాలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిసోమవారం అందజేశారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

ఉప్పల్, జూలై 22: సీజనల్ వ్యాధులపై జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. నీటి నిల్వలు, దోమలు వ్యాప్తి చెందే ప్రాంతాలను గుర్తించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీసీ ఆంజనేయులు, డీఈ చందన, ఎంటమాలజీ ఏఈ నరేష్‌రెడ్డి, సూపర్‌వైజర్ సుదర్శన్, ఈఎఫ్ఏ అంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కీసరలో ఘనంగా స్వామి వారి పల్లకీసేవ

కీసర, జూలై 22:కీసరగుట్టలో సోమవారం స్వామివారి పల్లకీసేవను ఘనంగా నిర్వహించారు. గర్భాలయంలో శ్రీ మూలవిరాట్‌స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణమందిరం నుంచి స్వామివారిని పల్లకీసేవలో ఊరేగింపు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ,ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముదిరాజ్ కులాలన్ని బీసీ ఏ లో చేర్చాలి

రామంతాపూర్,జూలై 22: ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలని కోరుతూ రామంతాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మహేందర్‌ముదిరాజ్ సోమవారం ఉప్పల్ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు మోరా రవికాంత్ , మహేందర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కృష్ణమూర్తి,మహంకాళీ లక్ష్మణ్,రవిముదిరాజ్,సదానంద్,అంబటి జగదీశ్,అంజయ్య,సంపత్,శంకరయ్య,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం

బోడుప్పల్, జూలై22: బోడుప్పల్ పరిధి భీంరెడ్డికాలనీకి చెందిన ఓ నిరుపేద విద్యార్థిని అందూషారాణికి స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీనివాస్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కార్పొరేటర్ పద్మారెడ్డి చదువులో రాణిస్తున్న అందూషారాణి బీటెక్ చదువుకు ప్రతి సంవత్సరం రూ.10వేల చొప్పున నాలుగు సంవత్సరాలపాటు ఆర్థికసహాయం అందివ్వడానికి ముందుకొచ్చారు. ఈ మేరకు సోమవారం అందూషారాణికి ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యనారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాలుడి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలి

జవహర్‌నగర్, జూలై 22: కుక్కల దాడిలో చనిపోయిన బాలుడు విహాన్ కుటుంబానికి మనోధైర్యం కల్పించి అండగా నిలవాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో చనిపోయిన బాలుడు విహాన్ కుటుంబాన్ని ఆదుకోవాలని సోమవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్‌లకు బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్‌బీ, చిరంజీవి, కిశోర్, యాదగిరి, శివన్నారాయణ, ప్రవీణ్‌కుమార్, మీర్జా, షేక్ షావలి తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

పీర్జాదిగూడ, జూలై 22: మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని ఓ వ్యక్తి మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కాచవానిసింగారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ చారి (37) కారు డ్రైవర్. కొన్నాళ్ల నుంచి మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం తాగడానికి డబ్బులు లేకపోవడంతో.. తన తల్లిని వంద రూపాయలు అడిగాడు. ఆమె ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన విష్ణుచారి.. సాయంత్రం ఇంట్లోకి వెళ్లి ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు.

ఆర్థిక ఇబ్బందులతో..

బోడుప్పల్ గాయత్రిహిల్స్‌కు చెందిన బానాల ప్రశాంత్(27) స్థానికంగా పేయింటర్‌గా పని చేస్తున్నాడు. కొన్ని నెలల నుంచి ఆర్థికంగా ఇబ్బందులు గురికావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రశాంత్ ఆదివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో కుటుంబసభ్యులు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 22: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్, ఓఎల్‌సీసీ, పీడీసీ తదితర కోర్సుల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవా ల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.500 చొప్పున చెల్లించి, ఈ నెల 26లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 30వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చన్నారు.

నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, రెండో సంవత్సరం బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 26 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వా ల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.10 వేల చొప్పున చెల్లించి ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో జడ్జీ పర్యటన

హెచ్‌బీకాలనీలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీహాల్‌ను పరిశీలిస్తున్న జడ్జీ హేమంత్ కేశవ్ పాటిల్

మల్లాపూర్, జూలై 22: ఎల్బీనగర్ జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో సోమవారం పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. హెచ్‌బీకాలనీ మెయిన్‌రోడ్డులో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాలు భవనాన్ని, దాని చుట్టూ ఉన్న ఖాళీస్థలాన్ని పరిశీలించారు. కమ్యూనిటీహాల్ ఈ స్థితిలో ఉండటానికి కారణాలను స్థానికులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా మల్టీలెవల్ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, హెచ్‌బీకాలనీ ఫేజ్-2 అధ్యక్షుడు వెంకటాచారి జడ్జీకి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం ఇందిరానగర్ ఫేజ్ 2 కాలనీని, హెచ్‌బికాలనీ ఫస్ట్‌ఫేజ్‌లోని రాజీవ్‌పార్కును, మల్లాపూర్ బండబావిని జడ్జీ సందర్శించారు. ఇందిరానగర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని, రాజీవ్‌పార్కులో పాడైపోయిన ఓపెన్ జిమ్ పరికరాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలనీ, బండబావి వద్ద మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని కార్పొరేటర్ కోరారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధిపనులపై జడ్జీ సానుకూలంగా స్పందించినట్టు కార్పొరేటర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీ ముకుందరెడ్డి, ఈఈ హరిలాల్, డీఈఈ రూప, ఏఈ స్రవంతి, స్థానిక నాయకులు వెంకటాచారి, బాలరాజు, మధు ముదిరాజ్, ప్రతాప్‌రెడ్డి, వాసుచారి, నరసింహగౌడ్, కృష్ణ, అంజి, శేఖర్‌గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 22: ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలని 13వ వార్డు భవానీనగర్ కాలనీలో రూ. 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

ఘట్‌కేసర్,జూలై22: పోచారం పోలీస్టేషన్ పరిధిలోని చౌదరిగూడలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నేలపోగుల గ్రామానికి చెందిన తేరాల బాలాజీ (19) అనే విద్యార్థి స్నేహితులతో కలిసి చౌదరిగూడలోని ఓ అద్దె గదిలో నివాసం ఉంటూ, నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.సోమవారం తన స్నేహితుడైన పవన్ కుమార్‌తో కలిసి జోడిమెట్ల వైపు బైక్‌పై వేగంగా వస్తూ చౌదరిగూడ హన్‌మాన్ ఆలయం వద్ద రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొన్నాడు. దీంతో బాలాజీ అనే విద్యార్థికి తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందగా మరో విద్యార్థి పవన్ కుమార్‌కు తీవ్రగాయాలై దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. పోచారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కొంగ బాలకృష్ణముదిరాజ్, హైమారెడ్డి, పట్నం నర్సింహారెడ్డి.

శామీర్‌పేట, జూలై 22 : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని శామీర్‌పేట మండలం బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొంగ బాలకృష్ణముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి ప్రచార సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బీమసాని విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి హైమారెడ్డి, తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం నర్సింహారెడ్డి, భాస్కర్, కీసరి నర్సింగ్‌రావు, తుంకి భాస్కర్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు రాణి, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన సదుస్సులో మాట్లాడుతున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

శామీర్‌పేట, జూలై 22: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు. తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం సీజనల్ వ్యాదుల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అధికారులు, సిబ్బందిని సూచించారు. పురపాలక సంఘం పరిధిలో మెడికల్, మున్సిపల్, మెప్మా సంయుక్తంగా ఫీవర్ సర్వే చేయాలని ఆదేశించారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి రోడ్లకు ఇరువైపుల ఉన్న చెత్తను వెంటనే తొలగిస్తామన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో విపత్తులను ఎదుర్కోవడానికి ప్రత్యేక ఎమర్జెన్సీ, రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేసి నిరంతరం అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్లు రాజ్‌కుమార్‌యాదవ్, సురేశ్, నర్సింగ్‌రావు గౌడ్, హరిబాబు, మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఆర్ఐ భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక, వార్డు ఆఫీసర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వగురువు భారతదేశం

మేడ్చల్,జూలై 22: విశ్వగురువు భారతదేశం అని, జగద్గురువు శ్రీ కృష్ణుడు అని ప్రముఖ రచయిత ముదిగొండ శివప్రసాద్ అన్నారు. వ్యాస పూర్ణిమను పురస్కరించుకొని మేడ్చల్ పట్టణంలోని హరే రామ హరే కృష్ణ మందిరంలో టీచర్లకు సన్మాన కార్యక్రమాన్ని సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరు హాజరయ్యారు. అనంతరం మేడ్చల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తమ విధులు నిర్వహిస్తున్న టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇతిహాస సంకల్ప సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఇందుశేఖర్, భారత్ వికాస్ పరిషత్ దక్షిణ భారత సహాయ ప్రధాన కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ, రిటైర్డ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డీసీ నర్సింహులు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు రాజా రామ మోహన్, తాళ్లపల్లి గిరిధర్, సేభా భారతి కమిటీ సభ్యులు రఘురాములు పటేల్, శ్రీశైలం యాదవ్, రాధాకృష్ణ, సాయి, హరే రామ హరే కృష్ణ మందిరం వ్యవస్థాపకుడు లక్ష్మణ్, లిటిల్ లిల్లీ హైస్కూల్ డైరెక్టర్ సాయిదీప్, బీజేపీ నేతలు క్షమిత, హేమలత పాల్గొన్నారు.

డ్రగ్స్ ఫ్రీ సొసైటీని ఏర్పాటు చేయాలి: ఏసీపీ

శామీర్‌పేట, జూలై 22 :డ్రగ్స్ ఫ్రీ సొసైటీ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేట్ బషీర్‌బాగ్ ఏసీపీ రాములు కోరారు. తూంకుంట మున్సిపాలిటీలోని ఎక్స్‌లెన్సియా కళాశాలలో సోమవారం శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు, మత్తుమద్దులకు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకుంటుందన్నారు. చెడుసావాల కారణంగా మత్తుకు బానిసకావడంతో బంగారు భవిష్యత్తుతో పాటు ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు, మంచి బుద్ధులతో పాటు సామాజిక బాధ్యతలను అలవరచుకోవాలన్నారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హారిక, అనిత, పోలీస్, ఎక్స్‌లెన్సియా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రామంతాపూర్,జూలై 22: విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా హబ్సిగూడ సెక్షన్ గ్రీన్ హిల్స్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 11 నుంచి 1 గంట వరకు గ్రీన్ హిల్స్ కాలనీ,బృందావన్ కాలనీ,వసత్‌విహార్ కాలనీ,వివి నగర్,విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంరెడ్డి తెలిపారు.అదేవిధంగా హెచ్ఎంటీ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4:30 వరకు హైకోర్టు కాలనీ,బ్యాంక్ కాలనీ,హెచ్ఎంటీ నగర్,రోడ్డు నంబర్ 2నుండి 12 వరకు , బాపూజీనగర్ లలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తాం..

మల్కాజిగిరి,జూలై 22: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తామనిఅల్వాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యాకేందర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ యాకేందర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జేఏసీ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సురేందర్‌రెడ్డి,కృష్ణారెడ్డి,అరుణ్‌రాజ్ ఉన్నారు.

మండల పరిషత్‌లో బదిలీలు

శామీర్‌పేట, జూలై 22: ఎంపీడీవో కార్యాలయంలోని అధికారులు బదిలీలు అయ్యారు. సోమవారం కార్యాలయం నుంచి రిలీవ్ అయ్యారు. మండల పరిషత్‌లో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఎం.సంపత్‌కుమార్ బదిలీపై కీసర మండలానికి వెళ్లగా, సీనియర్ అసిస్టెంట్ వి.సంపత్ కుమార్, టైపిస్ట్ రంగాదేవి మేడ్చల్ మండల పరిషత్‌కు బదిలీపై వెళ్లారు. తమకు సహకరించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

జేపీఎల్ షురూ..

హైదరాబాద్, ఆట ప్రతినిధి : కేఎస్‌జీ జర్నలిస్టు ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) సీజన్-1 పోటీలు సోమవారం అట్టహాసంగా మొదలయ్యాయి. ఆరాంఘర్‌లోని విజయానంద్ గ్రౌండ్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో 10 టీవీపై టీవీ9 ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన 10టీవీ 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి గాను 116 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనలో టీవీ9 రెండు వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. కెప్టెన్ సాయికిశోర్(69) 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు త్రుక్ష ఫుడ్స్ ఎండీ భరత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో ఎన్‌టీవీ 58 పరుగులతో సాక్షి టీవీపై ఘన విజయం సాధించింది.

జింఖానాలో... డ్రెస్సింగ్‌రూమ్ ఆధునీకరణ

హైదరాబాద్, ఆట ప్రతినిధి : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) సికింద్రాబాద్ జింఖానా క్రికెట్ స్టేడియంలో మహిళల డ్రెస్సింగ్‌రూమ్‌ను పూర్తిగా ఆధునీకరించారు. మహిళా క్రికెటర్ల సౌకర్యార్థం డ్రెస్సింగ్‌రూమ్‌తో పాటు దానికి అనుబంధంగా ఉన్న ఎనిమిది చేంజింగ్ రూమ్స్‌కు మరమ్మతులు చేశారు. వీటిని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్, హెచ్‌సీఏ సీనియర్ మెంబర్ ఆగమ్‌రావు, అకాడమీ డైరెక్టర్ విజయ్‌మోహన్ ప్రారంభించారు.

త్వరలోనే వైకుంఠధామం పనులు చేపడతాం..

ఉప్పల్, జూలై 22 : చిలుకానగర్‌లో త్వరలో హిందూ శ్మశానవాటిక పనులు ప్రారంభిస్తామని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శ్మశానవాటికను ఇంజినీరింగ్, టెండర్ పొందిన కాంట్రాక్టర్‌తో కలిసి సోమవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులలో జాప్యం లేకుండా సత్వరం ప్రారంభించేల